www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

నామినేషన్ల ముగింపు

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాలో నామినేషన్ల పర్వం గురువారం ముగిసింది.

ప్రజాశక్తి-అమలాపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. వారం రోజులు గడువు ఇవ్వడంతో కాకినాడ జిల్లాలో ఒక పార్లమెంటు, ఏడు అసెంబ్లీ స్థానాలకు వివిధ పార్టీలు నుంచే కాకుండా ఇండిపెండెంట్‌గా పలువురు ఉత్సాహంగా నామినేషన్లు వేశారు. కొన్ని స్థానాల్లో ఒక్కొక్కరూ ఒకటి నుంచి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లు కూడా దాఖలు చేశారు.

కాకినాడ పార్లమెంటు స్థానానికి వైసిపి నుంచి చలమలశెట్టి సునీల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఎంఎం.పల్లంరాజు, కూటమి తరుపున జనసేన అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి ఎ.వెంకన్న దొర, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నుంచి గొడుగు సత్యనారాయణ, సిపిఐ (ఎంఎల్) నుంచి బి.బంగార్రాజు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కె.త్రినాథ్, జాతీయ జనతా పార్టీ నుంచి తంగెళ్ల శ్రీనివాస్, జన వాహిని పార్టీ నుంచి జి.అప్పలరాజు తదితరులతో పాటు మరికొందరు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ జైనివాస్‌కు అందజేశారు.

అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పరిశీలిస్తే... కాకినాడ సిటీ నుంచి ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వైసిపి అభ్యర్థిగా, టిడిపి నుంచి వనమాడి కొండబాబు, వివిధ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులతో సహా మొత్తం 35 నామినేషన్లు అందాయి. కాకినాడ రూరల్ స్థానం నుంచి అధికార పార్టీతో పాటు కూటమి అభ్యర్థులతో సహా 24 నామినేషన్లు, తుని అసెంబ్లీ స్థానానికి 30 నామినేషన్లు, ప్రత్తిపాడు అసెంబ్లీ స్థానానికి 24 నామినేషన్లు, పిఠాపురం స్థానానికి 33 నామినేషన్లు, పెద్దాపురం నుంచి 27 నామినేషన్లు, జగ్గంపేట నుంచి 26 నామినేషన్లు అందాయి. 26న శుక్రవారం వాటిని పరిశీలిస్తారు. 29 వరకు నామినేషన్లు ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాలను విడుదల చేస్తారు. ఆ తర్వాత బ్యాలెట్ పేపర్లు ముద్రిస్తారు.

పి.గన్నవరం కాంగ్రెస్ అభ్యర్థి చిట్టిబాబు నామినేషన్‌కు భారీగా తరలి వెళుతున్న కార్యకర్తలు

తూర్పు గోదావరి జిల్లాలో రాజమండ్రి పార్లమెంటు స్థానానికి 24 నామినేషన్లు, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో అసెంబ్లీ స్థానాలకు 181 నామినేషన్లు దాఖలు అయ్యాయి. రాజమహేంద్రవరం పార్లమెంటు స్థానానికి 9 మంది ఇండిపెండెంట్‌లు నామినేషన్ వేయగా వివిధ పార్టీలకు చెందిన వారు 15 మంది నామినేషన్ వేశారు అనపర్తిలో 29, రాజానగరంలో 31, రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలో 20, రాజమండ్రి రూరల్ 29, కొవ్వూరు 28 నిడదవోలు 30 గోపాలపురం 20 చొప్పున నామినేషన్ దాఖలు అయ్యాయి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం పార్లమెంట్ స్థానానికి సంబంధించి 21 మంది అభ్యర్థులు 35 నామినేషన్లు దాఖలు చేశారు. ఏడు నియోజకవర్గాల్లో 127 మంది అభ్యర్థులు 192 నామినేషన్లు దాఖలు చేశారు. అమలాపురం నియోజకవర్గంలో 18 అభ్యర్థులు 23 నామినేషన్లు, ముమ్మిడివరానికి 22 మంది అభ్యర్థులు 38 నామినేషన్లు, రామచంద్రపురానికి 21 మంది అభ్యర్థులు 32నామినేషన్లు, మండపేటకు 16 మంది అభ్యర్థులు 25 నామినేషన్లు దాఖలు చేశారు. రాజోలు నియోజకవర్గంలో 15 మంది 24 నామినేషన్లు, పి.గన్నవరం నియోజకవర్గంలో 17 మంది 25 నామినేషన్లు, కొత్తపేట నియోజకవర్గంలో 18 అభ్యర్థులు 28 నామినేషన్లు దాఖలు చేశారు. వైసిపి, కాంగ్రెస్, టిడిపి, జనసేన పార్టీ అభ్యర్థులతో పాటు పలువురు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారు.

కలెక్టర్‌తో యాజమాన్య, కార్మిక ప్రతినిధులు

పోరాడి సాధించారు

ఎపి పేపర్ మిల్లు లాకౌట్ ఎత్తివేత
కలెక్టర్ చొరవతో ఫలించిన చర్చలు
ఇది కార్మికుల విజయం : సిఐటియు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎపి పేపరు మిల్లు కార్మికుల పోరాటం ఫలించింది. లాకౌట్‌ను ఎత్తివేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ మేరకు గురువారం నోటీసు బోర్డు ఏర్పాటు చేసింది. ఎ-షిఫ్టు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి యథావిధిగా కార్మికులు విధులకు హాజరు కావాలని ప్రకటనలో వెల్లడించింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత చొరవతో యాజమాన్యం, కార్మికుల మధ్య చర్చలు ఫలించాయి. గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఎస్‌పి, జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో యాజమాన్యం, మిల్లులోని మొత్తం 11 కార్మిక సంఘాలతో కలెక్టరేట్‌లో చర్చలు జరిగాయి. సుమారు 2 గంటలపాటు జరిగిన ఈ చర్చల్లో కార్మిక సంఘాలు అనేక సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాయి. పలు సమస్యల పరిష్కారానికి యాజమాన్యం లఖితపూర్వక హామీ ఇచ్చింది. కార్మికులు విధులకు హాజరైన 25 రోజుల్లో వేతన ఒప్పందం చర్చలు నిర్వహించేందుకు ఒప్పుకుంది. గతంలో జరిగిన చర్చలలో 2020-2023 మధ్య కాలానికి వేతన ఒప్పందం చేయబోమంటూ మొండికేసిన యాజమాన్యం ఎట్టకేలకు దిగొచ్చింది. ఈ కాలానికి వేతన ఒప్పందం కోసం రాత పూర్వక హామీ ఇచ్చింది. సమ్మె కాలంలో కార్మికులపై ఎలాంటి కక్ష పూరిత చర్యలూ చేపట్టబోమని పేర్కొంది. చర్చలు సఫలం కావడంతో కార్మిక సంఘాలు, కార్మికులు హర్షం వ్యక్తం చేశాయి. కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్ చొరవ పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ చర్చల్లో జాయింట్ కార్మిక కమిషన్ ఎ.రాణి, సహాయ లేబర్ కమిషనర్ ఎఎస్ఎల్.వలీ, డిఎస్‌పి రామకృష్ణ, యాజమాన్య ప్రతినిధులు వి.శ్రీనివాస్, జి.గణేష్,

2లో..

జిల్లాకు చేరుకున్న పరిశీలకులు

ప్రజాశక్తి రాజమహేంద్రవరం రూరల్

తూర్పు గోదావరి జిల్లాకు ఎన్నికల కమిషన్ నియమించిన ప్రత్యేక పరిశీలకులు వచ్చారని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పరిశీలన కోసం రాజమండ్రి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులు, ముగ్గురు వ్యయ పరిశీలకులు, ఒక పోలీసు పరిశీలకులు వచ్చారని తెలిపారు. ఎన్నికల పరిశీలకులకు స్థానికంగా ధవళేశ్వరంలోని కాటన్ గెస్ట్ హౌస్‌లో విడిది ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో సాధారణ పరిశీలకులు ప్రజల నుంచి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు కాటన్ గెస్ట్ హౌస్‌లో అందుబాటులో ఉంటారని తెలిపారు.

సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రమణ్యం రాజమండ్రి పార్లమెంటు, అనపర్తి అసెంబ్లీ, రాజానగరం అసెంబ్లీ, రాజమండ్రీ సీటి అసెంబ్లీ, రాజమండ్రి రూరల్ అసెంబ్లీలకు సబంధించి సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకూ అందుబాటులో ఉంటారు. ఆయనను సంప్రదించాలఇసన ఫోన్ నంబర్ 8977935105.

సాధారణ పరిశీలకులు కమల్ కాంత్ సరోఛ్ కొవ్వూరు అసెంబ్లీ, నిడదవోలు అసెంబ్లీ, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంభందించి ఉదయం 9.00 గంటల నుంచి 10 గంటల వరకూ ఆందుబాటులో ఉంటారని ఆయనను సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 8977935105.

రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు జై అరవింద్ ఫోన్ నంబర్ 8977935072, అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు నితిన్ కురాయన్ ఫోన్ నంబర్ 8977935073, అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు రోహిత్ నాగర్ ఫోన్ నంబర్ 8977935074. పోలీసు పరిశీలకుడు బలరాం మీనా ఫోన్ నంబర్ 8712602093.

కార్టూ'నిజం'

ఎపి సెట్ నిర్వహణపై విసి సమీక్ష

ప్రజాశక్తి-రాజానగరం

రాజమహేంద్రవరం పరిధిలోని ఎపి స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్‌తో విసి ఆచార్య కె.పద్మరాజు సమీక్ష నిర్వహించారు. గురువారం యూనివర్సిటీ ఇసి హాల్లో నిర్వహించిన సమావేశంలో విసి పద్మరాజు మాట్లాడుతూ ఈ నెల 28న ఎపి సెట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని రాజమహేంద్రవరం పరిధిలో 7 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. రాజమహేంద్రవరం రీజినల్ పరిధిలోని 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని, చీఫ్ సూపరింటెండెంట్‌లు, అబ్జర్వర్స్ పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1 పేపర్-2 పరీక్షలు జరుగుతాయన్నారు. హాల్ టికెట్లు సూచించిన నిబంధనలు పాటిస్తూ పరీక్షలు రాసే అభ్యర్థులు ఉదయం 8:30 పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ మెంబర్‌గా విసి పద్మరాజు వ్యవహరిస్తున్నారని, వారి పర్యవేక్షణలో రీజినల్ పరిధిలో ఎపి సెట్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రీజనల్ కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు, అసిస్టెంట్ రీజనల్ కోఆర్డినేటర్ ఎస్.లింగారెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విసి పద్మరాజు

మలేరియా నిర్మూలనపై అవగాహనా ర్యాలీలు

ప్రజాశక్తి-యంత్రాంగం
ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లాలో పిహెచ్‌సిల సిబ్బంది అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. పలుచోట్ల అవగాహనా సదస్సులు నిర్వహించారు.
రాజమహేంద్రవరం రూరల్ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా కార్యాలయ సిబ్బంది, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఎఎన్ఎమ్, ఆశాలతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి పచ్చజెండాతో ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉదృతం చేద్దాం అనే నినాదంతో కార్యాచరణ సిద్ధంచేశామన్నారు. మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తగ జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామం లేదా కాలనీలో వారంతా కలిసి వారానికి ఒకరోజు డ్రై డే ని పాటించాలన్నారు. . గ్రామ పంచాయితీ, మునిసిపాలిటీ వారు ఫాగింగ్ చేసే సమయం లో ఇంటి తలుపులు,కిటికీలు తెరచి వుంచాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్‌హెచ్ఒ డాక్టర్ సంధ్య, అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటేశ్వరరావు, ఎపిడిమాలడిస్ట్ బి.సుధీర్ బాబు, జిల్లా మలేరియా కార్యాలయ సిబ్బంది, మరియు ధవళేశ్వరం సూపర్వైజర్లు, ఎఎన్ఎమ్‌లు, ఆశా లు పాల్గొన్నారు. **కడియం** మండల పరిధిలోని కడియం మరియు కడియపులంక పిహెచ్‌సి లకు చెందిన వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం కడియంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివ శంకర్, పిహెచ్‌సిల వైద్యాధికారులు డాక్టర్ మణిజ్యోష్న, డాక్టర్స్ స్వరూపలు మాట్లాడుతూ ఎనాఫిలిస్ అనే ఆడ దోమకాటు వలన మలేరియా వ్యాధి వస్తుందన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టుట ద్వారా దోమల ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు. మన చుట్టుపక్కల నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలనికోరారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమల వ్యాప్తి జరగదని,ఇంటిలో దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలనితెలిపారు. ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మలేరియాకు గురికారని, ఒకవేళ ఎవరికైనా మలేరియా జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా, తమ సిబ్బందిని సంప్రదించి అవసరమగు పరీక్షలు చేయించుకొని, మందులు తీసుకోవా లన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి ఎం.రామ కృష్ణ, హెచ్‌విలు కష్ట కుమారి, ఉమాదేవి, వైద్య సిబ్బంది విల్సన్ పాల్, మురళి, మూర్తి తదితరులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **చాగల్లు** మలేరియా నిర్మూలన దినోత్సవం లో భాగంగా పిహెచ్‌సి బ్రాహ్మణగూడెం నందు డాక్టర్ కె.నిశిత, డాక్టర్ పిఆర్ఎల్.దేవి సమక్షంలో బ్రాహ్మణగూడెం గ్రామపరిధిలో అవగాహనా కార్యక్రమం ర్యాలినిర్వహించారు. మలేరియా వ్యాధి లక్షణాలు వివరించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. దోమతెరలు వాడాలన్నారు. పిహెచ్‌సి సంప్రదించి రక్త పరీక్ష చేయించుకోవాలని మరియు వైద్యులు సూచించిన మందులు వాడాలన్నారు. కార్యక్రమంలో వి.పద్మ, ఎ.రామ చంద్రం, ఎస్.సారమ్మ, ఎం. రాజశేఖర్, డివి.రామకృష్ణ తదితరులు ఆశాలు పాల్గొన్నారు. **గోకవరం** జి.కొత్తపల్లి పిహెచ్‌సి నందు ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం కార్యక్రమం డా.నిఖిత ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం నినాదం ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేద్దామని అందరూ నినాదాలందిస్తూ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమం అనంతరం ఆరోగ్య విస్తరణాధి కారులు డి.ఎన్. మూర్తి, ఎస్.శంకర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ఫ్రైడే డ్రైడే కు వైద్య సిబ్బందికి సహకరించాలన్నారు. డెంగీ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు బారిన పడకుండా కాపాడు

కడియంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌విలు అరుణో నమ్మ, రాజేశ్వరి, ఎమ్ఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం:** ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఉండ్రా జవరం పిహెచ్‌సి పరిధిలో వైద్యాధికారి డాక్టర్ ఆర్ఎస్ఎస్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధికి సంబంధించి నిర్ధారణ కీలకమని, జ్వరం వస్తే డాక్టర్ ను సంప్రదించాలని, ప్రజలకు క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. తణుకు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు, ఉండ్రాజవరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2030 సంవత్సరానికి మలేరియా నిర్మూలన లక్ష్యానికి అనుగుణంగా క్షేత్ర స్థాయి సిబ్బంది పని చేయాలని కోరారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు. **పెరవలి** మండలం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి .తేజశ్రీ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మలేరియా వాటి లక్షణాలు చికిత్స తదితర విషయాలు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కె.హేమ రాజు, సూపర్వైజర్లు జి .సత్యేంద్ర కుమార్, ఎం.రాజ సులోచన, బి.విజయలక్ష్మి, కెవి.నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు, నర్సులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చాగల్లు
కాకతీయ కళ్యాణమండపం సెంటర్ వద్ద గురువారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేశారు. మండలం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహణతో మరియు చాగల్లు గ్రామ పంచాయతీ సౌజన్యంతో 24వ రోజు ఐ.పంగిడి వీరమళ్ళ పుల్లయ్య జ్ఞాపకార్థం వారికుమారులు వివిఎస్.ప్రకాష్ నాగరాజు, కనకరాజు, గోపికృష్ణ గంగాధర ఆర్థిక సహకారంతో చలివేంద్రంలో మజ్జిగ అందించారు. మానవతా సేవా సంస్థ సభ్యులు జజ్జువరపు వెంకటకృష్ణ ప్రసాద్, కొటారు శ్రీనివాస్ మాట్లాడుతూ చలివేంద్రం నిర్వహణకు దాతలు సహకరించాలన్నారు.

వాలంటీర్ల రాజీనామాలు ఆమోదించొద్దు

ప్రజాశక్తి-చాగల్లు
వాలంటీర్ల రాజీనామాలను అధికారులు ఆమోదించ వద్దని సిపిఎం మండల కార్యదర్శి కెె.దుర్గారావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. వైసిపి నాయకులు వాలంటీర్లు రాజీనామాలు చేసి పార్టీ సేవలో పాల్గొనాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. మరలా వైసిపి ప్రభుత్వ వస్తుందని తప్పనిసరిగా మిమ్మల్ని మరలా వాలం టీర్లగా తీసుకుంటామని వైసిపి నాయకులు ఒత్తిడి తెస్తు న్నారని ఆయన విమర్శించారు. వాలంటీర్ల రాజీనామాలు అధికారులు ఆమోదించవద్దని తప్పని పరిస్థితుల్లో వారు రాజీనామా చేస్తే వాళ్లకు మరల వాలంటరీ పోస్ట్ ఇవ్వరాదని అన్నారు. ఇన్ని సంవత్సరాలు వాలంటీర్లగా సేవలు చేయించుకుంటూ ఇప్పుడు పార్టీకి ఉపయోగపడాలి అని ఒత్తిడి తేవడం ఎంతవరకు సమాజం అని అన్నారు

ఒఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి-ఉండ్రాజవరం
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా పాలంగి చెరువు తవ్వుతున్న పని వారికి హెల్త్ ఎడ్యుకేషన్, వడదెబ్బ తగలకుండా తీసుకోవలిసిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారికి ఒఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జున్నూరి శ్రీనివాస్, పాలంగి హెల్త్ క్లస్టర్ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం విద్యార్థికి జెఇఇలో 1078వ ర్యాంక్

ప్రజాశక్తి-ఉండ్రాజవరం
జెఇఇ మెయిన్స్ జాతీయ స్థాయి లో దిలీప్ వెంకట సతీష్ 1078 వ ర్యాంక్ లభించింది. దిలీప్ వెంకట సతీష్ తల్లిదండ్రులు ఉండ్రాజవరానికి చెందిన సామాన్య రైతు సింహాద్రి శ్రీనివాస్, మోహన్ సత్య శ్రీ. ఏడవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తణుకు, విశాఖపట్నం శశి విద్యా ప్రాంగణంలో చదువు కొనసాగించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం విశాఖలో అడ్వాన్స్ పరీక్షకు తర్ఫీదు పొందుతున్నట్లు చెప్పారు. శశి విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, యాజమాన్యం, విద్యార్థి దిలీప్ వెంకట సతీష్ కు అభినందనలు తెలిపారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-అమలాపురం
సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రామచంద్రాపురం సబ్ డివిజన్ లో రామచంద్రాపురం పోలీసు స్టేషన్ పరిధిలో వివిఎస్ఎం కాలేజీ కవలవారి సావరం గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు, సమస్యాత్మక గ్రామాలలో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అమలాపురం సబ్ డివిజన్ లో అమలాపురం టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో శ్రీరాంపురం, గొల్లగూడెం, మద్దాలవారిపేట అశోక్ నగర్ లో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, సమస్యాత్మక గ్రామాలలో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

టిడిపి నాయకుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -దేవరపల్లి
టిడిపి అధిష్టానం అసమ్మతి నేతలు మరియు స్థానిక నేతల మధ్య చర్చలు జరిపి సూచించిన నిర్ణయాల మేరకు అందరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చి ఐకమత్యంగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. టిడిపి నేతలంతా కలిసి గురువారం పార్టీ సీనియర్ నేతలు గన్నమని హరికృష్ణ మరియు సుంకర దుర్గారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాగంటి వెంకటేశ్వరరావు, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం
జిల్లాలో పలుచోట్ల కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన వివిధ పథకాలను ఓటర్లకు వివరించారు.
చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం ఎస్‌సి పేటలోని ఇందిరా కాలనీ లో గురువారం కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణ కుమారి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే అర్హత కలిగిన ప్రతి పేద మహిళా అకౌంట్‌లో రూ.8333 సాధారణ ఖర్చులకు వేస్తామని, ఎన్ఆర్ఇజిఎస్ రోజు కూలీలకు రూ.400 పెంచుతామని, అలాగే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, గిట్టుబాటు ధర కల్పిస్తామని, పేద పిల్లలకు ఎల్‌కెజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యా అందిస్తామని అరుణ కుమారి ప్రచారం లో ఇంటింటికీ ప్రచారం చేశారు. కార్యక్రమంలో చాగల్లు మండలం అధ్యక్షులు బొనిగె రాంబాబు, పి సి సి డెలిగేట్ గెడ్డం సాయిబాబా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొణిదల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి ప్రభాకర్ చౌదరి, జిల్లా సెక్రటరీ కొయ్య వెంకట్ రావు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంది వెంకట నాగభూషణం, బిసి సెల్ నాయకులు సత్యనారాయణ మీసాల, మండలం ఎస్ సి సెల్ అధ్యక్షులు గుమ్మాపు జాన్ తదితరులు

బ్రాహ్మణగూడెంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అరుణకుమారి ఎన్నికల ప్రచారం

పాల్గొన్నారు. **కడియం** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్ మండలం లోని కడియపులంకలో గురువారంరాత్రి పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకే ప్రజలంతా హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని , పూల మార్కెట్లో ప్రతి ఒక్కరినీ కలిసి అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉలిసెట్టి సత్తిబాబు, కె.టి. రామారావు, బండారు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ రైతులకు అండగా ఉంటా: మంత్రి వేణు

ప్రజాశక్తి-కడియం
హరిత నిధి కడియం నర్సరీ రైతులకు తాము అండగా ఉంటామని మంత్రి, వైసిపి రూరల్ ఎంఎల్‌ఎ అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాల ఉజ్జ్వల హామీ ఇచ్చారు. కడియం నర్సరీ రైతులు నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పల్ల వెంకన్న, పుల్లా చంటియ్య, పుల్లా ఆంజనేయులు, పుల్లా వీర వెంకట్రావు తదితర నర్సరీలను సందర్శించి, నర్సరీల నిర్వాహకులు,రైతులను కలుసుకుని వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అందుకు అందరి సహకారంతో కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు యాదల సతీష్ చంద్రస్టాలిన్, తాడాల చక్రవర్తి, ఉటూకూరి శైలజ, ఈలీ గోపాలం, కొండపల్లి పట్టియ్య, తిరుమలశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గోపాలపురం
గోపాలపురం, జగన్నాధపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలలో వ్యవసాయ విద్యుత్ సరఫరా కు శుక్రవారం అంతరాయం వాటిల్లుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిడదవోలు బి. వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌డిఎస్ఎస్ పనులు నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గోపాలపురం, జగన్నాథపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలలో వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేస్తారన్నారు. వ్యవసాయ విద్యుత్ సరఫరా ఉదయం 5 నుండి 9 గంటల వరకు అదేవిధంగా మధ్యాహ్నం 1 గంటల నుండి విద్యుత్ సరఫరా ఇవ్వబడునని వ్యవసాయ రైతులు సహకరించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో 'బత్తుల' సతీమణి

ప్రజాశక్తి-సీతానగరం
ములకల్లంక గ్రామంలో గురువారం కూటమి బలపరిచిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ భార్య వెంకటలక్ష్మి, జాలిమూడి గ్రామంలో జనసేన యువ నాయకులు తోట పవన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గాజు గ్లాసు గుర్తు పై ఓటు వేసి బత్తుల బలరామకృష్ణను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోరాడి సాధించారు

(మొదటి పేజీ నుంచి)
ఎస్.విజయ కుమార్, కార్మిక సంఘం ప్రతినిధులు ఎస్.వెంకటేశ్వరరావు, టి.అరుణ్, ఎ.సత్యనారాయణ, జెవై.దాసు, కె.రాజేష్, బి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఇది పూర్తిగా కార్మికుల విజయం

వేతన ఒప్పందం కోసం కార్మిక సంఘాలు ఐక్యంగా చేసిన పోరాటం ఫలించింది. ఇది పూర్తిగా కార్మికుల విజయం. 23 రోజులుగా కార్మికులు ఐక్యంగా సమ్మె చేపట్టారు. 2020–2023 మధ్య కాలంలోని వేతన ఒప్పందం చేసేందుకు యాజమాన్యం రాతపూర్వక హామీ ఇచ్చింది. కార్మికులకు మద్దతు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు. యాజమాన్యం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కార్మిక పోరాటం తప్పదు.

- టి.అరుణ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు

క్రైం వార్తలు

పోలీసుల దాడుల్లో లిక్కర్, నగదు స్వాధీనం

ప్రజాశక్తి - అమలాపురం

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గురువారం జిల్లా పోలీసులు, జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు నిర్వహించిన దాడుల్లో 9 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 4 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్‌ను, 3.325 లీటర్ల ఐఎంఎల్‌ను, 49 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్‌ను, 8.82 లీటర్ల ఎంఎల్‌ను స్వాధీనపరుచుకున్నారు. సఖినేటిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారివద్ద ఉన్న రూ.2,100 నగదును సీజ్ చేశారు..2024-సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన జొన్నాడ, గోపాలపురం, బొబ్బర్లంక, దిండి, ఎదుర్లంక నరసాపురపుపేట చెక్ పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. 2024-సార్వత్రిక ఎన్నికల దష్ట్యా ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టి అండ్ ఎస్ఎస్‌టి అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో రూ.2,20,000లను సీజ్ చేశారు. అయినవిల్లి పోలీసు స్టేషన్ పరిధిలో పోలీసులు, ఎఫ్ఎస్‌టి బృందాలు రూ.4,50,000, మండపేట రూరల్ పోలీసు పరిధిలో రూ..1,80,000 నగదు మొత్తం రూ.6,30,000 సీజ్ చేశారు. ఐ.పోలవరం పోలీసు స్టేషన్ పరిధిలో చేసిన విస్తృత దాడుల్లో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 3072 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్‌ను, 552.96 లీటర్ల ఐఎంఎల్‌ను సీజ్ చేశారు. దీని ఖరీదు రూ.3,68,640 ఉంటుందని అధికారులు తెలిపారు.

40 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కట్టమూరు శివారులో గురువారం నిర్వహించిన దాడుల్లో 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ ఎబివి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా సారా రవాణాకు ఉపయోగించిన ఒక మోటార్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 3600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు.

ఓటుపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌డిఒ, ఇతర అధికారులు

ఓటు ప్రాముఖ్యతను గుర్తించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రతీ ఒక్కరూ ఓటు ప్రాధాన్యతను గుర్తించాలని కాకినాడ సిటీ నియోజకవర్గ ఆర్‌ఒ జె.వెంకటరావు సూచించారు. స్థానిక రాజాట్యాంక్ పార్కులో ఓటు విలువను తెలియజెప్పడం, ఓటు వేయాల్సిన ఆవశ్యకతను వివరించడం లక్ష్యంగా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అహ్లాదం కోసం, వాకింగ్ కోసం వచ్చిన ఓటర్లకు ఆర్‌ఒ అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటు వేద్దామనే నినాదంతో ఏర్పాటైన ఈ సెల్ఫీపాయింట్ వద్దకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఆర్‌ఒ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నదే ఎన్నికల కమిషన్ ప్రధాన లక్ష్యం న్నారు. ప్రధానంగా యువ ఓటర్లు చైతన్యవంతులై ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, స్మార్ట్‌సిటీ ఎస్ఇ పి.వెంకటరావు, ఇఇ సత్యకుమారిపాల్గొన్నారు.

కరపలో కూటమి నేతల ప్రచారం

ప్రజాశక్తి - కరప

కరప మండలం కూరాడ గ్రామంలో మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం కాకినాడ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ తనయుడు సందీప్, టిడిపి, జనసేన పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. ఈనెల 27న కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో నిర్వహించే బహిరంగ సభకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రానున్నారని, కావున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రచారంలో భోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్, ఎ.లచ్చారావు, మద్దూరు స్వామి, చీపురుపల్లి జయేంద్రబాబు, మేడిశెట్టి పట్టాభి, బండారు మురళీ పాల్గొన్నారు.

మాధురి స్కూల్ విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - శంఖవరం

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యా సంస్థ యాజమాన్యం, సిబ్బంది

కత్తిపూడి గ్రామంలోని మాధురి విద్యాలయం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరిగింది. 10వ తరగతి ఫలితాల్లో మాధురి విద్యాలయం మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. విద్యాలయానికి చెందిన కొత్త వీరవెంకట సత్యనారాయణ 590 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానం, పడాల వైష్ణవి స్కూల్ ద్వితీయ స్థానం, కొత్త సరస్వతి తృతీయ స్థానం రాగా స్కూల్ నుంచి 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల్లో 34 మందికి పైగా విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. మిగతా విద్యార్థులు అందరూ 400 పైగా మార్కులు సాధించి నూటికి నూరు శాతం ఉత్తీర్ణులు కావడం తమ విద్యాలయంలో క్రమశిక్షణతో కూడిన విద్య అందించడానికి నిదర్శనమని స్కూల్ కస్పాండెంట్ కడారి తమ్మయ్య అన్నారు.

దాడిశెట్టి సతీమణి ప్రచారం

కోటనందూరు: మంత్రి దాడిశెట్టి రాజా సతీమణి లక్ష్మీచైతన్య గురువారం ఎస్.అన్నవరంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి దాడిశెట్టి రాజాను గెలిపించాలని కోరారు.

టిడిపి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - సామర్లకోట

కూటమి బలపర్చిన టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం మండలంలోని వెంకటకృష్ణరాయపురం, ఉండూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తుమ్మల బాబు, విత్తనాల వెంకటరమణ, తోటకూర శ్రీనివాసు, పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి గుమ్మల్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్‌కు 43 మంది గుర్తింపు

ప్రజాశక్తి - కాకినాడ

హోం ఓటింగ్ ప్రక్రియకు 43 మందిని అర్హులుగా గుర్తించామని కాకినాడ సిటీ ఆర్‌ఒ జె.వెంకటరావు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సెక్టార్ అధికారులు, సంబంధిత బిఎల్ఒలతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్‌బూత్‌కు వచ్చి ఓటు వేయలేని 85 ఏళ్ళు దాటిన వృద్ధులు, దివ్యాంగుల కోసం హోం ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ కింద 43 మందిని గుర్తించామని, వీరందరి ఇంటి వద్దే ఓటు వేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఆ మేరకు సంబంధిత సెక్టార్ అధికారులు, బిఎల్ఒలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వీరితో ఓటు వేయించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, ఎఇ శిరీష్, శానిటరీ సూపర్‌వైజర్లు జిలానీ, రాంబాబు పాల్గొన్నారు.

పదో తరగతిలో 98, ఇంటర్‌లో 92 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - సామర్లకోట

10వ తరగతి, ఇంటర్ పబ్లిక్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలకు ధీటుగా ఓపెన్ స్కూల్ విద్యార్థులు సైతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు సామర్లకోట ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ తోటకూర సాయి రామకృష్ణ చెప్పారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి నెలలో జరిగిన ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫలితాలు వెలువడినట్లు చెప్పారు. వీటిలో స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం సామర్లకోట అధ్యయన కేంద్రంలో 10వ తరగతిలో 60 మందికి గాను 59 మంది ఉత్తీర్ణతతో 98 శాతం ఫలితాలు, అదేవిధంగా ఇంటర్‌లో 37 మందికి గాను 32 మంది ఉత్తీర్ణులై 92 శాతం ఉత్తీర్ణత సాధించా రన్నారు.రెగ్యులర్ స్కూల్ ఫలితాలకు ధీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ ఫలితాల సాధనకు ఫ్యాకల్టీ కోడూరి శివప్రసాద్, తాళ్లూరి వైకుంఠం, వి.అచ్చిరెడ్డి, పి.శ్రీనివాస్‌లకు అభినంద నలు తెలిపారు. గైడెన్స్, తరగతుల నిర్వహణ ద్వారా ఈ ఫలితాలు సాధ్యం అయిందన్నారు.

సాయి రామకృష్ణ

గొర్సలో మాజీ ఎంఎల్ఎ వర్మ ప్రచారం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మాజీ ఎంఎల్ఎ వర్మ అధ్వర్యంలో మండలంలోని గోర్స గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం ఇంటింటికీ వెళ్లి వచ్చే నెల 13న జరుగుతున్న ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జనసేన పార్టీ అభ్యర్థులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కొణిదెల పవన్ కళ్యాణ్ గుర్తు గాజు గ్లాసుపై వేసి గెలిపించాలని కోరారు.

మహిళలకు కరపత్రాలను ఇస్తున్న వర్మ

ఈసందర్భంగా వర్మ మాట్లాడుతూ సానుభూతి కోసం జగన్ రెడ్డి గులకరాయి డ్రామా మొదలు పెట్టారని హేళన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిశెట్టి సత్యానంద రెడ్డి, సన్నిబాబు, కొండపల్లి అబ్బులు, కొత్తపల్లి సర్పెంచ్ గవర్రాజు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయాన్ని సందర్శించిన పరిశీలకులు

కార్యాలయంలో ఆయా విభాగాలను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు రాజేష్ జోగ్ గోపాల్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాజేష్ జోగ్‌పాల్ గురువారం ఆర్‌డిఒ కార్యాలయాన్ని సందర్శించారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేసిన వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించిన ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిటి, వివిఎస్‌టి బృందాల కోసం ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను తనిఖీ చేశారు. ఇప్పటివరకు నిర్వహించిన ఎన్నికల ఏర్పాట్లపై ఆర్‌ఒ జె.సీతారామారావు ఆయనకు వివరించారు. ఎన్నికల పరిశీలకులు రాజేష్ జోగ్ పాల్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్‌టి బృందాలు ఎంత నగదును సీజ్ చేశారు? బృందాలు ఎంత దూరం వరకూ వెళ్తున్నాయి? ఎంత సమయం వరకు వీడియో గ్రాఫ్ రికార్డ్ చేస్తున్నారు? ఎస్ఎస్‌టి టీమ్స్, చెక్ పోస్ట్ వివరాలను ఆయన ఆరా తీశారు.

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం. 227/2023

వాది: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, చిట్యాల బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్

మరియు

ప్రతివాది: పెందుర్తి సత్యనారాయణ అండ్ 2 అదర్స్

దావా నోటీసు

ప్రతివాదులు అడ్రసు:

1) శ్రీ పెందుర్తి సత్యనారాయణ, తండ్రి: సూర్యరావు, పురుషుడు, 66 సం॥లు, కల్టివేషన్, డోర్ నెంబర్: 1-30, బస్టాండ్ సైట్, వెంకటయ్యపాలెం, H/o. చెరుకుమిల్లి, గోపాలపురం మండలం.

2) శ్రీమతి పెందుర్తి వీర భారతి, భర్త: సత్యనారాయణ, స్త్రీ, 58 సం॥లు, కల్టివేషన్, డోర్ నెంబర్: 1-30, బస్టాండ్ సైట్, వెంకటయ్యపాలెం, H/o. చెరుకుమిల్లి, గోపాలపురం మండలం.

పై దావా పరిహార నిమిత్తం వాది మీపై దావాను దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీరు ప్రతివాదులు అయి వున్నారు. కావున మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని ది. 29-4-2024వ తేదిన ఉదయం 10.30 కు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని ఎడల దావాను మీ పరోక్షమందు తీర్మానించెదరు.

వాయిదా తేది: 29-4-2024

పి.ఉదయ భానూజీ

వాది తరపు అడ్వకేటు

కొవ్వూరు, సెల్: 9440536819

మహారాజశ్రీ IV అడిషనల్ స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎక్సైజ్ కోర్టు, ఏలూరు

O.S. 310/22

బిట్వీన్:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజారు బ్రాంచి ఏలూరు -వాది

చిలకపాటి కమలాకరరావు, S/o. late శ్రీనివాసరావు, వయస్సు 53 సం॥లు, డో.నెం. 3-859/1, రామకృష్ణ నగర్, రాజమహేంద్రవరం రూరల్, VTC హుకుంపేట, తూర్పుగోదావరి జిల్లా. -ప్రతివాది

పై ఉదహరించిన ప్రతివాది నోటీసు/ దావా సమను నిమిత్తం ది. 08-5-2024న ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట హాజరయి, మీకు ఆక్షేపణలు ఉన్నచో శ్రీ కోర్టు వారి యందు తెలుపుకొని చెప్పుకోవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

కె.సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

ఏలూరు అడ్వకేట్, ఏలూరు

ది.25-4-2024 సెల్: 9440181117

ప్రకటన

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 28/2023 in O.S. No. 38/2022

Between:

DHR/ వాది: పాటమశెట్టి ఈశ్వర్ రామ్

మరియు

JDR/ ప్రతివాది: తోట హరికృష్ణ

JDR/ ప్రతివాది:

తోట హరికృష్ణ, S/o. సుబ్బారావు @ వెంకట సుబ్బారావు, డో.నెం. 2-82, తాడిపర్రు, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534227.

పై నెంబరు దావా గ్రంథము నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపించినను అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా నోటీసులు అమలు నిమిత్తము ది. 10-05-2024 సం॥రం తేదీనకు వాయిదా వేసినారు. ఆరోజు ఉదయము గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order//

కొండూరి అనంద పద్మనాభం

ఇందుకూరి వెంకట నరసింహరాజు

వాది తరపు న్యాయవాదులు, తణుకు

ది.25-04-2024 సెల్: 948193227

నోటీసు

మహారాజశ్రీ 2వ అదనపు డిస్ట్రిక్ట్ కోర్టు, అమలాపురం

I.A. 447/23 in I.A. 1243/16 in O.S. 56/16

Between:

Thatikonda Santhi Kamala @ Grandhi Santhi Kamala ...Plaintiff

AND

Grandhi Parvatha Vardanamma (died) and 5 others ...Defendants

4వ ప్రతివాది:

Grandhi Sriramachandra Murthy, S/o. Suryanarayana, Private Job, D.No. 8-81, Near Om Shanthi Bhavan, Grandhi vari Street, Mummidivaram.

6వ ప్రతివాది:

Lakkimsetty Alivelu Manga Sitamanikya Lakshmi, W/o. late Venkata Rama Krishna, Near Om Shanthi, Razole.

ఈ దావాలో మొదటి ప్రతివాది అయిన గ్రంధి పర్వత వర్ధనమ్మ గారు (లేటు) మీరు కూడ వారసులుగా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు కలయాపన చేస్తూ ఉండుట వలన శ్రీ కోర్టు వారు 4వ ప్రతివాది మరియు 6వ ప్రతివాదులుగా మీకు నోటీసు ఆర్డరు వేసినారు. మీరు ది. 08-5-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరు అయ్యి మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలుపగలరు. లేనిచో మీ పక్షమున కేసు కొట్టివేయుదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

N.CH.VENKATESWARA RAO

అమలాపురం Advocate, Amalapuram

22-4-24 Cell: 9885464893

విద్యార్థినిని అభినందిస్తున్న సత్యప్రభ

తమ్మారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులను వరుపుల తమ్మారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ పాల్గొని మాట్లాడారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో బాలికలు తమ సత్తా చాటుతున్నారన్నారు. విద్య ద్వారా కుటుంబంతోపాటు సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆడ పిల్లలకు విద్యను అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సూరాబత్తుల స్నేహలత 589, కాజులూరి దుర్గ వరలక్ష్మి 587, కంద దుర్గారత్నం 551, సేనాపతి సాయి సత్య 528, కలిగిల సత్యసాయి 520లతోపాటు మరికొందరు ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

9 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని ఇసుకపల్లి, మూలపేట, వాకతిప్ప, కొమరగిరి గ్రామాలకు చెందిన 9 మంది వాలంటీర్స్ రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.

ర్యాలీలో మాట్లాడుతున్న కమిషనర్ శివప్రసాద్

మలేరియాను తరిమికొడదాం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పట్టణంలో దోమల నిర్మూలన ద్వారా మలేరియా ప్రబలకుండా తరిమికొడదామని మున్సిపల్ కమిషనర్ కె.శివప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుంచి బాలాజీ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సిబ్బందితోపాటు ప్రజల్లో కూడా మలేరియాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత పౌరులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె.శ్రీనివాసరావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్‌జి.ఆనంద్, గ్రామ వార్డు కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏసును పార్టీ నుంచి తొలగించాం

ప్రజాశక్తి - జగ్గంపేట

విప్లవ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దాపురం డివిజన్ కమిటీ సభ్యులు మరుకుర్తి ఏసును పార్టీ నుంచి తొలగించడం జరిగిందని ఆ పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక స్టాలిన్ భవన్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఏసు పార్టీలో పని చేస్తున్నాడని తెలిపారు. అయితే పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఘటనలు గత ఏడాది కాలంగా బయటకు వస్తున్నాయని, పలువురు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేయడంతో పార్టీ కమిటీ నిలదీయడం జరిగిందని తెలిపారు. వాటికి సమాధానం చెప్పలేక మా పార్టీ నుంచి విడిపోయిన మరో వర్గం చెంతన చేరడం జరిగిందన్నారు. అతన్ని పార్టీ సస్పెండ్ చేయడం జరిగిందని, విప్లవ సానుభూతి పరులు, ప్రజలు గమనించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వి.చిట్టిబాబు, కె.లక్ష్మి, వి.శాంతి, బాపిరాజు, రామిరెడ్డి, భీమ శంకర్ పాల్గొన్నారు.

పెద్దాపురం 'కోట'పై వైసిపి జెండా ఎగురవేస్తాం

ప్రజాశక్తి - సామర్లకోట

పెద్దాపురం కోటపై రానున్న ఎన్నికల్లో వైసిపి జెండాను ఎగురవేస్తామని వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు జోస్యం చెప్పారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 4 దశాబ్దాల అనంతరం అత్యధిక మెజారిటీతో వైసిపి అభ్యర్థిగా తాను విజయం సాధించి పెద్దాపురం నియోజవర్గం కోటపై స్థానికుడి జెండా ఎగురవేస్తామని ధీమాను వ్యక్తం చేశారు. 25 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఎంఎల్‌ఎ కావాలన్నా తన ఆకాంక్షకు సిఎం జగన్ తనకు సీటు ఇచ్చి ఊపిరి పోసారన్నారు. తాను పిలుపు ఇవ్వకపోయినా నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 40 సంవత్సరాలుగా నియోజవర్గంలో స్థానికేతరులే రాజకీయం చేస్తున్నారని, ఈ ఎన్నికల్లో వారిని ఇంటికి పంపించి స్థానిక జెండాను ఎగరవేస్తామన్నారు. సిఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తనకు విజయాన్ని అందిస్తాయని అన్నారు. తాను శాసనసభ్యునిగా గెలుపొంది అవినీతి

మీడియాతో మాట్లాడుతున్న వైసిపి అభ్యర్థి దవులూరి

రహితంగా పరిపాలన అందిస్తానన్నారు. ప్రధానంగా సామర్లకోట, పెద్దాపురం పట్టణాలకు తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో దొరబాబు సతీమణి చంద్రకళ, కుమార్తె సార్విక, తండ్రి దవులూరి సుబ్బారావు, రాష్ట్ర అయ్యర్క కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, పార్టీ ఎన్నికల పరిశీలకులు చీకట్ల కిషోర్ పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల సమన్వయకర్తగా నులుకుర్తి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

టిడిపి కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా టిడిపి నాయకుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు నియమి తులయ్యారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావును జనసేన అభ్యర్థి పంతం నానాజీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, కాకినాడ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్, కాకినాడ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్‌బాబా, సీనియర్ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర బీసీ సెల్ ఛైర్మన్‌గా, పిసిసి జనరల్ సెక్రెటరీగా, ఎఐసిసి మెంబెర్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

శ్రీ విద్యలో సక్సెస్ మీట్

విద్యార్థులను సత్కరిస్తున్న స్కూల్ యాజమాన్యం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ఏలేశ్వరం శ్రీవిద్య విద్యార్థులు విశేష ప్రతిభ కనపరిచిన నేపథ్యంలో పాఠశాల ఆవరణలో గురువారం సక్సెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల టాపర్స్ జి తులసీప్రియ(587), ఎ.లోకేష్(581), కె.సాహితి (573)లతో పాటు, 500 మార్కులు దాటిన 31 మందిని పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టివి. నాయుడు మాట్లాడుతూ ఏలేశ్వరంలో గత 22 సంవత్సరాలుగా నామమాత్రపు ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ ఇ.దమయంతి మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి 31 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించగా అందులో 14 మంది 550 మార్కులు దాటి సాధించడం గర్వకారణ మని అన్నారు. పరీక్షకు హజరైన 46 మంది విద్యార్థులు మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లీదండ్రులకు హెచ్ఎం జి.శ్రీకాంత్ అభినందనలు తెలిపారు.

రసాయన శాస్త్ర ప్రయోగాలపై శిక్షణ

ప్రయోగాలపై అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్

ప్రజాశక్తి - పెద్దాపురం

రసాయన శాస్త్ర ప్రయోగాలపై విద్యార్థులకు 5 రోజులపాటు శిక్షణా శిబిరం ప్రారంభం అయ్యింది. గురువారం స్థానిక రామారావుపేటలోని ఎసిటి సైన్స్ సెంటర్‌లో క్యాంపు నిర్వహకులు బుద్దా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక మహారాణి కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు గంగాధరుడు ప్రారంభించారు. బుద్దా శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని విద్యార్థులే కాకుండా తుని, కోరుకొండ, కాకినాడ తదితర ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో మూలకాల ఆవర్తన పట్టిక తయారీ, వడపోత, ఆర్బిటాల్ల తయా రీ, భౌతిక మార్పు, రసాయనిక మార్పు, రసాయన శాస్త్ర ప్రయోగశాలలోని పరికరాలపై అవగాహన, ఫుడ్ బింగో గేమ్ వంటి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణ పట్ల విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ ప్రయోగాల్లో భాగస్వాములు కావాలన్నారు.

పొన్నాడ విస్తృత ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక పంచాయతీ పరిధిలో వైసిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ విస్తృత ప్రచారం నిర్వహించారు. గురువారం స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద పూజలు నిర్వహించి రోడ్ షో ద్వారా కేశవపురం, రచ్చవారిపేట, గాంధీనగర్, మాధవరాయనిపేట, కేశవ స్వామి కాలనీ, గిడ్ల వారి పేట, జల్లా వారి పేట ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుల దొమ్మేటి సామ్యూల్‌సాగర్, పార్టీ నాయకులు కాదా గోవింద కుమార్, బొంతుమోహన్, దున్నా శ్రీకాంత్, రచ్చ ముత్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశపురం కాలనీ, పెద్దబొడ్డు వెంకటాయపాలెం ప్రాంతాలకు చెందిన పలువురు వైసిపిలో చేరారు.

హెచ్‌సిలు, వారి పిల్లలను సత్కరిస్తున్న సిఐ

పట్టుదలతో కృషి చేస్తే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - సామర్లకోట

క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించగల్గుతారని సిఐ డి.సురేష్ అన్నారు. స్థానిక స్టేషన్లో పనిచేస్తున్న హెచ్‌సి ఎస్.అప్పారావు తనయుడు ఎస్.శ్రీనివాస ధర్మతేజ, మరో హెచ్‌సి ఎ.గంగాధర్ కుమార్తె ఎ.మానస ఉత్తమ మార్కులు సాధించారు. గురువారం వారిని ఘనంగా సత్కరించి ఒక్కొక్కరికీ రూ.5 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిని సిఐ అందించారు. ట్రాఫిక్‌లో విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న ఎఎస్ఐ టివి.రత్నంకు క్యాష్ రివార్డ్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మౌనిక, మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సత్యనారాయణ

కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి నీరుకొండ సత్యనారాయణ వివిధ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షలు మేర రుణమాఫీ, వికలాంగులకు రూ.6000, వృద్ధులు, వితంతువులకు రూ.4000 పింఛన్‌తోపాటు పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఆయన వెంట జిల్లా ఎస్‌సి సెల్ ఛైర్మన్ మొయ్యేటి సూర్యప్రకాశరావు, కొప్పన కోటేశ్వరరావు, కరణం శ్రీనివాస్ తాతపూడి జార్జిరాజు, ఎం.నారాయణ పాల్గొన్నారు.

దోమల నివారణ ద్వారానే మలేరియా నిర్మూలన

ప్రజాశక్తి - పెద్దాపురం

దోమల నివారణ ద్వారానే మలేరియా నిరోధించగలుగుతామని ఎస్ఇ ఒ.జీవన్ అన్నారు. ప్రపంచ మలేరియా నివారణా దినోత్సవం సందర్భంగా గురువారం మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు ఆధ్వర్యంలో స్థానిక సెట్టిగ పేటలో మలేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ మలేరియా లక్షణాలు, మలేరియాకు సంబంధించిన అంశాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు మాట్లాడుతూ నీటి గుంటలు, మురుగు కాలువలలోనే కాకుండా ఇంటి ఆవరణలోని ఫ్రిడ్జ్, పూల కుండీలలో కూడా దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉందన్నారు. అతి చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతుందన్నారు. దోమల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశకి-ఆత్రేయపురం

ఎటువంటి భయాందోళన లేకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకుని మండలంలోని గ్రామాల్లో ఈసారి అత్యధిక శాతం పోలింగ్ నమోదయ్యేలా ప్రజలకు రక్షణ కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. గురువారం రాజవరం, బొబ్బర్లంక గ్రామాల ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు మరియు సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాలు మీకు రక్షణగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల వీధులలో కవాతు నిర్వయిచడంతోపాటు ప్రజలకు భరోసా కల్పించేలా అవగాహన కల్పించారు.

ఎంఎల్ఏ వేగుళ్లకు 'ఎంపిఎస్' స్కూల్ మద్దతు

ప్రజాశకి-మండపేట

కష్టాల్లో వున్న మా స్కూల్ ను కాపాడిన మీకే మా మద్దతు అంటూ మండపేట ఎంపిఎస్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంఎల్ఏ వేగుళ్లకు నీరాజనం పలికారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా మారేడుబాక లో పర్యటించి తిరిగివస్తున్న సమయంలో స్కూల్ వద్ద ఎంపీఎస్ టీం పూల వర్షం తో అపూర్వ స్వాగతం పలికారు. ఎంఎల్ఏ వేగుళ్ళ మాట్లాడుతూ మీ అందరి ఆదరాభిమానాలు చూస్తుంటే ఇది ఎన్నికల ప్రచారంలా కాకుండా విజయోత్సవ వేడుకల్లా కనిపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓట్లేసి తన గెలుపునకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ విజయవంతానికి కృతజ్ఞతలు : ఎంఎల్సి తోట

ప్రజాశక్తి-మండపేట

నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఊరేగింపులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ కృకతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వైసిపి మండపేట అభ్యర్థి, ఎంఎల్సి తోట త్రిమూర్తులు అన్నారు. విజయలక్ష్మి నగర్లో ఉన్న తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం వేసిన తన నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు అనూహ్య రీతిలో వేలాదిగా తరలి వచ్చారన్నారు. తనపై చూపించిన ప్రేమాభిమానాలు జీవితాంతం గుర్తుపెట్టు కుంటానని అన్నారు. ఇదే స్ఫూర్తిని మే 13 వరకూ కొనసాగించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రైస్ మిలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాబి రామయ్య చౌదరి, ఎఎంసి ఛైర్మన్ నక్కా సింహాచలం, వైస్ ఛైర్మన్ చిక్కాల శ్రీనివాస్, వైసిపి టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం మండల విద్యుత్ ఉప కేంద్రం 33/11 కెవి ఫిడర్ పరిధిలో మరమ్మతులు మరియు ట్రీ కట్టింగ్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ అమలాపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు .

హోమ్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

పోలింగ్ కేంద్రాలకు రాలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులు, వికలాంగులు ఇంటి నుంచి ఓటింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2024 లో ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఎన్నికల సంఘం చేపట్టింది దీనిలో ఒక భాగం ఇంటి నుంచి ఓటింగ్ విధానం ఒకటని తెలిపారు. దానికోసం అవగాహన కార్యక్రమాలతో పాటు సమగ్ర కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోంది గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్లు, ఫెసిలిటేషన్ సెంటర్లను కొత్తగా అందుబాటులోకి తెచ్చిందన్నారు దీని ద్వారా పోలింగ్ శాతాన్ని గతం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని ఎన్నికల సంఘం అధికారులు భావిస్తున్నారని అన్నారు. ఇందులో 85 ఏళ్ల పైబడిన వయోవృద్ధ ఓటర్లు, 40 శాతం వికలాం గత్వం పైబడి సదరమ్ ధ్రువపత్రం కలిగిన వికలాంగ ఓటర్లు అర్హులన్నారు. వీరికి హోమ్ ఓటింగ్ చేసేందుకు అవకాశం కల్పించా రు. 85ఏళ్లు దాటిన వృయోవద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రానికి వెళ్లడానికి శరీరం సహకరించక నడవలేని స్థితిలో లేని కారణంగా చాలా మంది ఓటింగ్ కి దూరంగా ఉంటున్నారని ఎన్నికల సంఘం అధికారులు భావించారన్నారు. అందుకే హోమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కు ను ఉపయోగించుకునే అవకాశం కల్పించినట్లు చెబుతున్నారు. ప్రతి పోలింగ్ బూతుకు సంబంధించిన ఎన్నికల అధికారులు సర్వే చేసి హోమ్ ఓటింగ్ కి అర్హులైన ఓటర్ల కు ఫారం .-12డి అందించిహోమ్ఓటింగ్కు చర్యలు చేపట్టారు. ఇప్పటికే దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ దాదాపుగా పూర్తికావచ్చిందన్నారు. త్వరలో హోమ్ ఓటింగ్ నిర్వహణకు బూత్ లెవల్ అధి కారులు సన్నద్ధమవుతున్నారన్నారు.ఎవరైతే హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకొని అర్హత పొందారో వారి ఇంటికి వెళ్ళి ఎన్నికల అధికారులు హోమ్ ఓటింగ్ ప్రక్రియను త్వరలో నిర్వహిస్తారన్నారు.

కలెక్టర్ హిమాన్షు శుక్లా

నేతాజీ స్కూల్ విద్యార్థిని జ్యోష్నకి పలువురి అభినందన

నవోదయకు నేతాజీ స్కూల్ విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి -ఆలమూరు

జవహర్ నవోదయకు చెముడులంక నేతాజీ(ఇఎమ్) స్కూల్ విద్యార్థిని బడుగు జ్యోష్న ఎంపికయినట్లు నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ యెరుబండి శ్రీనివాసరావు తెలిపారు. ఆ విద్యార్థినికి గురువారం స్కూల్ వద్ద అభినందన సభ నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగువానిలంకకు చెందిన జ్యోష్న ఎల్కేజీ నుండి నేతాజీ స్కూల్ లోనే విద్యను అభ్యసిస్తు ఈ ఘనత సాధించిందని తెలిపారు. ఉపాధ్యాయులు అర్థమెటిక్, రీజనింగ్, ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చినందున తను జవహర్ నవోదయలో ఉతీర్ణురాలు అయి నట్లు విద్యార్థిని జ్యోష్న తెలిపింది. విజేతను సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సత్యనారాయణ, పాఠశాల ఇంచార్జి పద్మావతి, ప్రిన్సిపాల్ సునంద, టీచర్లు ప్రవీణ, దుర్గ, తదితరులు అభినందించారు.

క్రీడాకారులకు అభినందలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

రాష్ట్ర స్థాయి మోడరన్ పెంటాథలాన్ క్రీడా పోటీలు నెల్లూరు జిల్లా కావలిలో ఏప్రిల్ 20, 21 తేదీల్లో నిర్వహించారు ఈ పోటీల్లో జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఏడుగురు రన్ చాంపియన్ -2024 అథ్లెటిక్స్ 7ర్యాంక్ లో విజయం సాధించారు. కాట్రేనికోన మండలం బసుతిప్ప గ్రామానికి చెందిన మల్లాడి భాగ్య లక్ష్మి, ఓలేటి రాజు నేషనల్‌కు ఎంపికయ్యారు రు ఈ నెల 28,30 తేదీల్లో బొంబాయి లో జరగబోయే అథ్లెటిక్స్‌లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు కె.జనార్ధనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన రాయపురెడ్డి బాబికి, విద్యార్థులకు గ్రామస్తులు,ఉపాధ్యాయులు అభినందించారు.

45 మంది విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీ

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరంలో బిఎ బికామ్, బిఎస్‌సి గ్రూపుల నుంచి 15 మంది చొప్పున మొదటగా చేరబోయే మొత్తం 45 మంది విద్యార్థులకు మొదటి ఏడాదికి పూర్తి ఫీజును తమ కమిటీ చెల్లిస్తుందని గురువారం ఆలమూరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. అలాగే 2024- 25 ఏడాదికి సంబంధించిన కళాశాల ప్రచార పత్రాలను వారు ఆవిష్కరించారు. మండలంలోని మోదు కూరుకు చెందిన గుణ్ణం వీర్రాజు కళాశాల అభివద్ధికి రూ.50 వేల విరాళాన్ని అందించారు. ప్రచార పత్రాల ముద్రణ భారం వహించిన అడ్వకేట్ ఎస్కే షరీఫ్ ను కళాశాల అభివద్ధి కమిటీ అభినందించారు. ఈ కార్యక్రమంలో గారపాటి త్రిమూర్తులు, ప్రిన్సిపల్ డాక్టర్ వి.నరసింహస్వామి, ఎంఇఒ-2 పివి.సుబ్బరాజు, కళాశాల అధ్యాపక బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో ఎడ్యుకేర్ విద్యార్థినులకు అత్యుత్తమ పర్సంటైల్స్

ప్రజాశక్తి -మామిడికుదురు

ఎస్‌కె.అమీనా

కె.లిఖితాదేవి

జెఇ ఇ మెయిన్స్ లో వరసగా మూడవ సారి నగరం ఎడ్యుకేర్ విద్యా ర్థులు అత్యుత్తమ పర్సన్ టైల్స్ సాధించారు. ఎస్ కె.అమీనా 96.77, కె.లిఖితాదేవి 96, సిహెచ్.సాహితి 94.27, కె.పూజ 93.78, ఎన్.తన్విసాయి 90.24పాయింట్లు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిసారని కర్సపాండెంట్ కె.మురార్జీ గురువారం తెలిపారు ప్రతిభావంతులను ఆయన తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కాట్రేనికోన

ప్రచారం చేస్తున్న దాట్ల సుబ్బరాజు, గంటి హరీష్

తనను గెలిపిస్తే తీర గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని కూటమి బలపరిచిన ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి దాట్ల సబ్బరాజు(బుచ్చిబాబు) హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాట్రేనికోన మండల పరిధిలో ఉప్పూడి గ్రామాల్లో గురువారం ఎంఎల్ఏ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, కూటిమి బలపరిచిన టిడిపి అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధూర్‌తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఇద్దరు అభ్యర్థుల వెంట అధిక సంఖ్యలో మూడు పార్టీల నాయకులు గ్రామంలో పర్యటించారు.

'దాట్ల'కు యానాం నాయకుల మద్దతు

ఐ.పోలవరం కూటమి బల పరిచిన ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజుకు పలువురు యానాం యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. మురమళ్ల క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం యానం మున్సిపల్ మాజీ ఛైర్మన్ గిడ్ల చంద్రరావు ఆధ్వ ర్యంలో అంబేద్కర్ వెల్‌ఫేర్ అసోషయేషన్ ప్రెసిడెంట్ బడుగు బలరాం, దరియాలతిప్ప కోఆపరేటివ్ సొసైటి మాజీ అధ్యక్షులు గెడ్డం వెంకట్రావు, పివై-04ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మడికి వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఐ కాంగ్రెస్ నాయకులు మోకా బాబురావు, ఎల్ఐసి చీఫ్ ఎడ్వైజర్ కమిటీ జగ్జీవనరాయ్ మెల్లం సంపతరావు, పెయ్యల పండు, ఇసుక పట్ల పాపారావు, మెల్లం వివి.సత్యనారాయణ టిడిపి అభ్యర్థి దాట్ల సబ్బురాజుకు మద్దతు ఇచ్చి శాలువాతో సత్కరించారు.

చింతలపల్లి గ్రామ కార్యదర్శిగా ఏసుబాబు

ప్రజాశక్తి-రాజోలు

చింతలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా తాడి ఏసుబాబు గురువారం భాద్యతలు స్వీకరించారు. సుమారు మూడు నెలలుగా సెలవులో ఉన్న ఏసుబాబు బదిలీపై చింతల పల్లి వచ్చారు. గతంలో మలికిపురం, నగరం, విశ్వేశ్వరాయపురంలో పంచాయతీ కార్యదర్శిగా సేవలందించారు.

జనసేన అభ్యర్థి గిడ్డి ప్రచారం

ప్రజాశక్తి -అంబాజీపేట

కూటమి బలపరిచిన పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ, నాయకులతో కలసి వక్కలంక, కముజువారిలంక, ఇరుసుమండ గ్రామాలలో గురువారం ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త నామన రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, శిరిడి వెంకటేశ్వరరావు, గణపతి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైసిపి అభ్యర్థి విప్పర్తి

అంబాజీపేట వాకలగరువు, తొండవరం, నదీతీరా గ్రామాల్లో పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు గురువారం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఫిషర్‌మెన్ పేట వాసులు పలువురు వైసిపిలో చేరారు. నందంపూడి గ్రామం సర్పంచ్ పితాని మంగాదేవి, వీరాస్వామి, గ్రామశాఖ ఆధ్వర్యంలో విప్పర్తి ప్రచారం ప్రచారంలో మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్, మాజీ ఎంఎల్ఏ పాముల రాజేశ్వరి దేవి, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, నేలపూడి స్టాలిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లిలో బండారు ..

ఆత్రేయపురం కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి బండారు సత్యానందరావు ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమం జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో కలసి గురువారం ప్రారంభించారు. తొలుత వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని. అనంతరం గ్రామంలో ప్రచారం మొదలుపెట్టారు అనంతరం లొల్ల గ్రామంలో వీధులలో ప్రచారం చేశారు అనంతరం మెర్లపాలెంలో ప్రజాగళం ఎన్నికల ప్రచారం కొనసాగించారు.

ఎంపీ గొల్ల బాబూరావు ప్రచారం..

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం డి. రావులపాలెంలో గురువారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మంత్రి పినిపే విశ్వరూప్, రాజ్యసభ ఎంపీ గొల్ల బాబురావు, అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు పాల్గొని అమలాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తున్న విశ్వరూప్‌ను, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న రాపాక వరప్రసాద రావును అధిక మెజార్టీతో గెలిపించి ఓటర్లను కోరారు.

మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్రేయపురం, ర్యాలీ, పిహెచ్‌సి వైద్య అధికారులు దుర్గ భవాని ,సుస్మిత అన్నారు గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోగల గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు . మలేరియా సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇంటింటికి వెళ్లి తెలియజేశారు. **మామిడికుదురు** పి.గన్నవరం మండలం బెల్లంపూడి గ్రామంలో ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం గ్రామంలోని వివిధ ప్రాంతాలలో హెల్త్ సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా వ్యాధి సంక్రమణ, నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి చిర్రా కాంతిర్మయి, ఎఎన్ఎం కత్తుల ఉమా దేవి, ఆశా వర్కర్స్ జంగా బేబి, యన్నపు నాగ మణి, సరెల్ల భారతి పాల్గొన్నారు.

నేడు ద్రాక్షారామంలో పవన్ బహిరంగ సభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ శుక్రవారం సాయంత్రం ద్రాక్షారామంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని కూటమి బలపరిచిన రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి వాసంశెట్టి శభాష్ తెలిపారు. ఆయన గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రామచంద్రపురం నుంచి ద్రాక్షారామం వరకు జరిగే ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ద్రాక్షారామం బోస్ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో రాత్రి 7 గంటలకు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈ సమావేశానికి టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు, అభిమానులు ప్రతినిధులు పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు.

వీల్‌చైర్ల కొనుగోలులో చిలక్కొట్టుడు..?

ప్రజాశక్తి-కడియం

నిధులు లేక గ్రామ పంచాయతీలు కొట్టు మిట్టాడుతుంటే, మూలిగే నక్కమీద తాటి పండు పడినట్లు పంచాయతీల నుండి సొమ్ములు గుంజుకోవడానికి ఒక ఉన్నతాధికారి మార్గాలను వెతకడం జిల్లాలో చర్చనీయాంశాంగా మారింది. ఎన్నికల బదిలీలలో భాగంగా తూర్పు గోదావరి జిల్లాకు వచ్చిన ఆ అధికారి తనదైన శైలిలో పంచాయతీ కార్యదర్శులకు హుకుం జారీ చేస్తున్నట్లు తెలియవచ్చింది. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ బూత్‌ల వద్ద వికలాంగులు, వృద్ధుల సౌకర్యార్థం వీల్ చైర్లు కొనుగోలులో ఉన్నతాధికారి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఒకే ప్రాంగణంలో నాలుగైదు పోలింగ్ బూత్‌లు ఉన్నా ఒకటి లేదా రెండు వీల్ చైర్లు సరిపోతాయి. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో లేవలేని ఓటర్లకు ఇంటివద్దకు వెళ్ళి ఓటు వేయించుకునే అవకాశం కల్పించారు. అందువల్ల ఇటువంటి ఓటర్లు పోలింగ్ బూత్ వద్దకు రావడం తగ్గుతుంది. కొన్ని గ్రామ పంచాయతీలకు పాత వీల్ చైర్లుకూడా ఉన్నట్లు తెలుసోతంది. అవన్నీ కాదని మొత్తం అన్ని పోలింగ్ బూత్‌లకు గ్రామ పంచాయతీలతో సంబంధం లేకుండా కాంట్రాక్టర్లతో ఒప్పందం కుదుర్చుకున్న అధికారి ఒక్కొక్క వీల్ చైర్ ఖరీదు సుమారు రూ.5 వేల చొప్పున బిల్లు చెల్లించాలని గ్రామ కార్యదర్శులపై ఒత్తిడి తేవడంపై సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ఇవే వీల్ చైర్లు బహిరంగ మార్కెట్లో రూ.3 వేలకు అందుబాటులో ఉన్నాయంటున్నారు. తమ వద్ద వీల్‌చైర్లు ఉండగా మళ్లీ ఎందుకు కొనాలని కొందరు సర్పంచులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల అనంతరం అధికారి బదిలీపై వెళ్లిపోనున్నందున దొరికిన కాడికి దోచుకోవడానికి ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారని కొందరు సర్పంచులు ఆరోపిస్తున్నారు. ఆయన తీరుపై జిల్లాలో పలువురు సర్పంచ్‌లు కలెక్టర్ మాధవీలతకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. కడియం మండలంకు సంబంధించి 78 పోలింగ్ బూత్‌లు ఉండగా వాటన్నింటికీ వీల్‌చైర్‌లను కాంట్రాక్టర్ ద్వారా పంపించారని, వాటిని ఆయా పంచాయితీలకు కూడా చేరవేసి, వాటికి బిల్లులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని పలువురు సర్పంచ్‌లు వాపోతున్నారు. వీల్‌చైర్ల కొనుగోలుకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ మాధవీలత దృష్టికి తీసుకెళ్లగా వాటిని ఎక్కడైనా కొనుగోలు చేసుకోవచ్చని చెప్పారని వైసిపి కడియం మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ తెలిపారు. ఆయా పంచాయతీలకు అవసరమైన వీల్‌చైర్లు మాత్రమే సర్పంచులు ఏర్పాటు చేయాలని కలక్టర్ తెలిపారని ఆయన వివరించారు.

కడియం ఎంపిడిఒ కార్యాలయం వద్ద వీల్‌చైర్లు

పింఛన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

వృద్ధులు, వికలాంగులు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత కార్మిక, మత్స్యకార, డప్పు కళాకారుల పింఛన్లు సచివాలయాల వద్ద కాక మే 1న ఇంటి వద్దే పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ డిమాండ్ చేసారు. రోజురోజుకూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో వికలాంగులు, వృద్ధులు బయటకు రాలేని పరిస్థితి నెలకొందని గత నెలలో రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో పింఛన్లు పంపిణీ సచివాలయాల వద్ద ఇవ్వడం వల్ల వృద్ధులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. కొన్ని చోట్ల మరణాలు కూడా సంభవించాయని అన్నారు. గంటల తరబడి సచివాలయాల వద్ద పడిగాపులు కాసినా, నగదు లేదని సమాధానం సిబ్బంది చెప్పడం, 1వ తేదీనే ఇవ్వాల్సిన ఫించను సకాలంలో ఇవ్వకపోవడంతో పింఛనుదార్లు నానా అవస్థలూ పడ్డారని రాజశేఖర్ అన్నారు. కావున గత అనుభవాలను దష్టిలో ఉంచుకుని పింఛన్లను సకాలంలో ఇంటి వద్దే పంపిణీ చేయాలని, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చర్యలు తీసుకోవాలని, సిబ్బందికి ఇతర విధులు అప్పగించకుండా సరిపడా నగదు ముందుగానే అందేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు.

వాలంటీర్లు, ఆపరేటర్‌పై కేసు

ప్రజాశక్తి-గోపాలపురం

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు వాలంటీర్లు, ఒక ఎండియు ఆపరేటర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. గురువారం ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం మండలంలోని కరిచర్లగూడెంలో 3వ క్లస్టర్ వాలంటీర్ బత్తిల శ్రీను, 4వ క్లస్టరు వాలంటీరు వేముల రమేష్, ఒక ఎండియు వాహనం ఆపరేటర్ గారపాటి ధనరాజు ఈ నెల 20న వైసిపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు ఎంపిడిఒ ఫిర్యాదు మేరకు గోపాలపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఆర్‌ఒతో మాట్లాడుతున్న ప్రత్యేక పరిశీలకుడు పరదీప్

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-రామచంద్రపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో42 రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లను ప్రత్యేక అధికారి హిమాచల్ ప్రదేశ్ క్యాడర్‌కు చెందిన పరదీప్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ సుధాసాగర్‌తో ఆయన మాట్లాడారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. గురువారం వరకు నామినేషన్ ప్రక్రియను పరిశీలించి ఎన్ని నామినేషన్లు వేశారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ దాఖలు చేసిన వారి వివరాలు నోటీస్ బోర్డులో ప్రకటన చేయాలన్నారు. రామచంద్రపురం పట్టణంలోని చింతపల్లి సూరన్న నగర్‌లోని మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. రిటర్నింగ్ అధికారి సుధాసాగర్‌తో మాట్లాడి ఎన్నికల ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలో ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. సీతానగరంలో మదర్ థెరిస్సా సెంటర్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఉన్న ముసుగు తొలగించి పాలాభిషేకం చేయడంపై ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు కోడ్ ఉల్లంఘనపై గురువారం సీతానగరం పోలీసులు కేసు నమోదు చేశారు.

సాధారణ, వ్యయ పరిశీలకుల నియామకం

ప్రజాశక్తి-అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి సాధారణ, వ్యయ పరిశీలకులుగా ఆరుగురు ఐఎఎస్, ఐఆర్ఎస్, ఐపిఎస్ కేడర్లకు చెందిన అధికారులు నియమితులైనట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ ఆరుగురు అధికారులు మలికిపురం మండలం దిండి ఆర్‌విఆర్ సరోవర్ రూమ్ నెంబర్ 1119లో రాజేశ్వర్, రూమ్ నెంబర్ 1120లో ప్రదీప్ కుమార్, రూమ్ నెంబర్ 1121లో సివి.చంద్రకాంత్, రూమ్ నెంబర్ 1122లో ఉమేష్ కుమార్, రూమ్ నెంబర్ 1123లో సుమిత్ దాసు గుప్తా, రూమ్ నెంబర్ 1124లో రాహుల్ దింగ్రా తాత్కాలికంగా నివాసం ఉంటున్నారన్నారు. సాధారణ పరిశీలకులుగా నియమితులైన రాజేశ్వర్ గోయల్ (సెల్.8978962588) అమలాపురం పార్లమెంట్, పి.గన్నవరం, రాజోలు, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణ తీరును పర్యవేక్షిస్తారని తెలిపారు. మరో సాధారణ పరిశీలకులు పరదీప్ కుమార్ (సెల్ 897750 2588) ముమ్మిడివరం, రామచంద్రపురం, మండపేట, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలీస్ పరిశీలకులుగా నియమితులైన ఎంవి.చంద్రకాంత్ (సెల్ 7893256556) అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో పోలీసు సంబంధిత సాధారణ ఎన్నికల నిర్వహణ తీరును పర్యవేక్షిస్తారని తెలిపారు. వ్యయ పరిశీలకులుగా అమలాపురం పార్లమెంటుకు నియమితులైన ఉమేష్ కుమార్ (సెల్ 7893512588) పార్లమెంట్ స్థానానికి సంబంధించి అభ్యర్థుల వ్యయాలను పర్యవేక్షిస్తారని, ఆయన తెలిపారు. రాహుల్ దింగ్రా (సెల్. 8978452588) ముమ్మిడివరం, రామచంద్రపురం, మండపేట అసెంబ్లీ నియోజకవర్గాలలో అభ్యర్థుల వ్యయాలను పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. మరో వ్యయ పరిశీలకులు సుమిత్ దాస్ గుప్తా ఐఆర్ఎస్ (సెల్ 73308 62588) రాజోలు, పి గన్నవరం, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాలలో అభ్యర్థుల వ్యయాలను పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రకాంత్

ఎన్నికల్లో శాంతిభద్రతలపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పోలీసు ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్ గురువారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత ఆయనకు ఎస్‌పి శ్రీధర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న ముందస్తు చర్యలు, పోలింగ్ స్టేషన్ల వద్ద కల్పిస్తున్న భద్రతాపరమైన ఏర్పాట్లపై, అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తీసుకుంటున్న చర్యల గురించి, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరుపై అధికారులతో చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో పోలీసు ఎన్నికల పరిశీలకులు చంద్రకాంత్‌తో పాటు, ఎస్‌పి ఎస్.శ్రీధర్, ఎఎస్‌పి ఎస్.ఖాదర్ బాషా, అమలాపురం, కొత్తపేట, రామచంద్రాపురం దిశ డిఎస్‌పిలు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్స్, ఎస్ఐలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ర్యాంకులతో ఆదిత్య ప్రభంజనం

కాకినాడ : జెఇఇ మెయిన్స్-2024 ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన సిహెచ్.శ్యామ్ సాయిరాజ్ 54వ ర్యాంకు, బి.రఘురామసహన్ 59, ఎమ్.విశ్వజ్ 78, ఎహెచ్.సత్య నిహంత్ 80, కె.కీర్తిఐశ్వర్య 89, జి.జగదీష్ వెంకట సీతారామ్ 100 ర్యాంకుల సాధించారు. అలాగే 170, 233, 268, 330, 430, 482, 496 వంటి వివిధ కేటగిరిల నుంచి ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో ఆదిత్య ప్రభంజనం సృష్టించింది. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మెన్ ఎన్. శేషారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మా పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్‌కు ఈ విజయాలు నిలువుటద్దం వంటివన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. సెక్రెటరీ ఎన్.కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ రెగ్యులర్ ఇంటర్ విద్యార్థులతోనే మేము సాధించిన ఈ ఫలితాలతో జాతీయ స్థాయిలో ఆదిత్య మరొక్కసారి జయకేతనం ఎగురవేసిందని అన్నారు.

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో తిరుమల ప్రభంజనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక జెఇఇ మెయిన్స్ పరీక్షల్లో రాజమహేంద్రవరంలోని తమ తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. వివిధ కేటగిరీల్లో జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు యు.సుధీర్ 34వ ర్యాంకు, ఎంజి.వెంకట మహేష్ 37వ ర్యాంకు, కెజె.వెంకట సాయి 57వ ర్యాంకు, ఆర్.పవిత్ర 90వ ర్యాంకు, ఎం.చరణ్ శ్రీతేజ 118వ ర్యాంకు, జి.వంశీకృష్ణ 123వ ర్యాంకు, పి.దినేష్ 141వ ర్యాంకు, ఎం.వినేష్ కుమార్ 145వ ర్యాంకు, ఎం.శ్రీమణికంఠ 149వ ర్యాంకు, జిఎన్.దుర్గాసాయి 168వ ర్యాంకు సాధించారు. 210, 217, 221, 223, 225, 238, 253, 255, 261, 265, 277 , 288, 291 ర్యాంకులు సాధించారని, 1000 లోపు 58 మంది, 5000 లోపు 254 మంది, 10000 లోపు 417 మంది, 20000 లోపు 654 మంది ర్యాంకులు సాధించారని, కోచింగ్ తీసుకున్న విద్యార్థుల్లో 1,358 మంది అడ్వాన్స్ పరీక్షకు అర్హత పొంది 92 శాతం సక్సెస్ రేటు సాధించారని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి ఛైర్మన్ నున్న తిరుమల రావు అభినందించారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులతో విద్యా సంస్థల ఛైర్మన్ తిరుమలరావు

ఒకే పేరుతో ముగ్గురు అభ్యర్థులు...

పి.గన్నవరం: పి.గన్నవరం నియోజకవర్గంలో ఒకే పేరు కలిగిన ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణతో పాటు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరుపున మరో గిడ్డి సత్యనారాయణ, అలాగే జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా అదే పేరున్న అభ్యర్థి నామినేషన్ వేశారు. అయితే నామినేషన్ల స్క్రూటీ, ఉపసంహరణల అనంతరం ఎంత మంది ఈ పేరుగల అభ్యర్థులు బరిలో ఉండబో తెలియాలంటే 29 వరకూ ఆగాల్సిందే...

బ్రహ్మపురిలో సూర్య ప్రకాష్ ప్రచారం

రామచంద్రపురం : కె.గంగవరం మండలంలోని బ్రహ్మపురి గ్రామంలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు హారతులు, పూలదండలతో స్వాగతం పలికారు. సూర్య ప్రకాష్ గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చివరిరోజు జోరుగా...

గోపాలపురంలో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి లూథర్

మార్టిన్ లూథర్ నామినేషన్

గోపాలపురం: గోపాలపురం నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సోడదాసి మార్టిన్ లూథర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం గిడుగు రుద్రరాజు, మార్టిన్ లూథర్ మాట్లాడారు. టిడిపికి, బిజెపికి, జనసేనకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే అన్నారు. పదేళ్లుగా బిజెపితో కలిసి టిడిపి, వైసిపిలు రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశాయన్నారు. ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ప్రత్యేకహోదా, రైతు రుణమాఫీ, ఇంటిలోని మహిళకు నెలకు రూ.8,333 చొప్పున ఏడాదికి లక్ష, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఉపాధి హామీ పథకం కూలీలకు రోజుకు కనీస వేతనం రూ.400, వృద్ధుల పింఛన్లు రూ.4వేలు, వికలాంగులకు రూ.6 వేల పింఛను వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి జెస్సీ సతీష్‌బాబు, నాలుగు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మట్టపర్తి రామమోహనరావు, వేగూ రామకృష్ణ, టి.ఫ్రాన్సిస్, బొడా జనార్దన్, కర్ర హరిబాబు, గన్నిన రామారాయుడు, విళ్లూరి రమేష్ పెద్ద సంఖ్యలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే జై పార్టీ అభ్యర్థిగా ముంగాల శ్రీనివాసరావు, ఆల్ ఇండియా పేవరేట్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా బాతుల శ్రీవేణు, టిడిపి అభ్యర్థిగా మద్దిపాటి వెంకటరాజు నామినేషన్ వేశారు.

దళిత బహుజన పార్టీ అభ్యర్థిగా సతీష్

కోటనందూరు : తుని నియోజకవర్గ అభ్యర్థిగా దళిత బహుజన పార్టీ నుంచి అల్లిపూడి గ్రామానికి చెందిన దూర్తి సతీష్ నామినేషన్ దాఖలు చేశారు. ఆర్ఓ కెవి.రామలక్ష్మికి నామినేషన్ పత్రాన్ని అందించారు. పార్టీ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్‌తోపాటు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నామినేషన్ దాఖలు చేశారు.

ప్రత్తిపాడుకు 11 మంది నామినేషన్లు

ఏలేశ్వరం : ప్రత్తిపాడు అసెంబ్లీ స్థానానికి 11 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు ఆర్ఓ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నిరుకొండ వీరవెంకటసత్యనారాయణ, టిడిపి నుంచి వరుపుల సత్యప్రభ, వరుపుల సత్యవతి, వైసిపి నుంచి వరుపుల సుబ్బారావు, వరుపుల సత్యనారాయణ, జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్థిగా దాడిశెట్టి ప్రసాద్, బిసివై అభ్యర్థిగా గొంప శివ, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ఎద్ద వరప్రసాద్, సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా ఐతిన సింహాచలం, స్వతంత్ర అభ్యర్థులుగా గొంతిన శివరాజా, నమ్మి రాజా తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని తెలిపారు.

మండపేటకు 16 మంది

మండపేట : బిఎస్‌పి తరుపున గుర్రం సత్తియ్య, స్వతంత్రులు కోన శ్రీకృష్ణ, కోన వీరవెంకట సత్యనారాయణ నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తంగా ఇప్పటి వరకూ 16 మంది అభ్యర్థులు 25 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం నుండి నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి డివిఎస్.ఎల్లారావు తెలిపారు. 29న అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేస్తారు.

పిఠాపురం అసెంబ్లీకి 23 మంది దాఖలు

పిఠాపురం : పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం 12 మంది నామినేషన్ పత్రాలను ఆర్ఓ ఎస్.రామసుందర్ రెడ్డికి అందజేశారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసేసరికి 8 పార్టీల నుంచి 9 మంది అభ్యర్థులు, 14 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. 23 మంది అభ్యర్థులు 35 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఆర్ ఒ తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా చిట్టిబాబు నామినేషన్

మామిడికుదురు : పి.గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కొండేటి చిట్టిబాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నగరంలోని ఆయన స్వగృహం నుంచి జాతీయ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జంగా గౌతమ్, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేళ తాళాలు మధ్య బైక్ ర్యాలీ నిర్వహించారు. తరువాత తహశీల్దార్ కార్యాలయంలో రెండు నామినేషన్ పత్రాలు ఆర్ఓ శ్రీరామచంద్రమూర్తికి అందజేశారు. ఈ ర్యాలీలో జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు, మహ్మద్ ఆరిఫ్, శ్రీమన్నారాయణ, అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, కొండేటి వెంకటేశ్వరరావు, వికాస్, నేతల నాగరాజు, బొంతు రాజేంద్రప్రసాద్, నాగవరపు నాగరాజు పాల్గొన్నారు.

కాకినాడలో నామినేషన్ వేస్తున్న వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్

అట్టహాసంగా సునీల్ నామినేషన్

కాకినాడ : కాకినాడ పార్లమెంట్ వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అట్టహాసంగా నామినేషన్‌ను దాఖలు చేశారు. గురువారం కాకినాడ ఆనందభారతి వద్దకు చేరుకొని అక్కడినుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. నాలుగు పర్యాయాలు కాకినాడ పార్లమెంట్ నుండి పోటీ చేశానన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఖండించారు. పవన్ మాదిరిగా తాను నియోజకవర్గాలను మార్చుకోలేదని నాలుగు పర్యాయాల నుంచి ఇక్కడే పోటీ చేశానన్నారు. పవన్ ఈ విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. సునీల్ వెంట కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ వంగా గీత, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు వైకాపా నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజానగరంలో చివరి రోజు జోరుగా..

రాజానగరం : రాజనగరం నియోజకవర్గంలో నామినేషన్ చివరి రోజు గురువారం కొత్తపల్లి భాస్కరరామం రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ తరపున రెండో సెట్ నామినేషన్లు కొత్తపల్లి భాస్కరరామం దాఖలు చేశారు. ఇండిపెండెంట్లుగా గంధం రాజేశ్వరి, నాలం సూర్యలక్ష్మీనారాయణ, బి.ఆనంద్ కుమార్, బత్తుల బాలబ్రహ్మం, బత్తుల వందన అంబిక, కాంగ్రెస్ పార్టీ తరపున ముండ్రు వెంకట శ్రీనివాసు, జై భారత్ నేషనల్ పార్టీ తరపున పొనగంటి అప్పల సత్యనారాయణ, ప్రజాబంధు పార్టీ, మద్దా వెంకటరావు ఇండియన్ ప్రజాబంధు పార్టీ, నల్లమిల్లి రవికుమార్ సహుజన సమాజ పార్టీ తరపున,జనసేన అభ్యర్థి బత్తుల బలరామకష్ణ తరపున దొడ్డ వెంకటేశ్వర్లు, భారతీయ చైతన్య పార్టీ తరపున కట్టా కష్ణ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న పెద్దాపురం వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు

ముమ్మిడివరంలో ఏడు నామినేషన్లు

ముమ్మిడివరం : గురువారం ఏడు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్ఓ వి.మదన్ మోహన్‌రావు తెలిపారు. టిడిపి అభ్యర్థిగా దాట్ల సుబ్బరాజు, స్వతంత్ర అభ్యర్దులుగా రాయుడు శ్రీరామచంద్రమూర్తి, అంగాడి రేవతి, టేకుమూడి వెంకట్రావు, దంగేటి రామకృష్ణ, చిట్టిరాజు ఎస్‌వియువిఆర్ఎస్.స్వామి నామినేషన్ వేశారు.

రామచంద్రపురానికి ఎనిమిది మంది

రామచంద్రపురం : రామచంద్రపురం నియోజకవర్గానికి ఆఖరి రోజు గురువారం మరో ఎనిమిది నామినేషన్ లు దాఖలు అయ్యాయి. వాటిలో వైసిపి నుంచి పిల్లి సూర్య ప్రకాష్, స్వతంత్ర అభ్యర్థి చెక్క సుజాత, టిడిపి నుంచి వాసంశెట్టి సునీత, వాసంశెట్టి సుభాష్ నామినేషన్‌లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా కొయ్య బంగారుబాబు, ఆకళ్ళ ముఖలింగరావు, గుత్తుల పెదరాజు నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ దాఖలు చేసిన దవులూరి

పెద్దాపురం : నియోజవర్గం అభ్యర్థి దవులూరి దొరబాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వైసిపి కార్యాలయం నుంచి దవులూరి దొరబాబు దంపతులు ర్యాలీగా తరలి వెళ్లారు. తొలుత పలు దేవాలయాలు, చర్చిల్లో పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దవులూరి చంద్రకళ, అయ్యరక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు, ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఉబా జాన్ మొజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా జర్నలిస్ట్ గంగ

యు.కొత్తపల్లి : పిఠాపురం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కొత్తపల్లి మండలం జర్నలిస్ట్ ఆదిమూలం గంగ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం పిఠాపురం మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఒక జర్నలిస్టుగా ప్రతి గ్రామంలోనూ తిరిగానని, మూడు మండలాల్లో ఉన్న సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ప్రస్తుతం పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న రాజకీయ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడానికే సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఎవరికీ ప్రజల సమస్యలు పట్టడం లేదన్నారు. తనను ఎంఎల్ఏగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి తన సొంత నిధులతో ఇళ్ల నిర్మాణాలు చేపడతానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా దొరబాబు నామినేషన్

పెద్దాపురం : కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థిగా తుమ్మల దొరబాబు నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఆయన తన నామినేషన్‌ను ఆర్ఓ జె.సీతారామారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ సెల్ కార్యదర్శి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు కె.సతీష్, దూసర్లపూడి గణేష్, సరుగుల్ల శ్రీను, తుమ్మల అయ్యన్న, సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, కూనిరెడ్డి అప్పన్న పాల్గొన్నారు.

పెద్దాపురంలో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల దొరబాబు

యు.కొత్తపల్లిలో నామినేషన్ వేస్తున్న జర్నలిస్ట్ గంగ

తునిలో నామినేషన్ వేస్తున్న దళిత బహుజన పార్టీ అభ్యర్థి సతీష్

గతంలో నియోజకవర్గంగా సామర్లకోట

ప్రజాశక్తి - సామర్లకోట

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒకప్పుడు సామర్లకోట శాసనసభ నియోజక వర్గం కూడా ఉండేది. సామర్లకోటకు పక్కనే పెద్దాపురం నియోజక వర్గం కూడ ఉండేది. సామర్లకోట నియోజకవర్గంలో సామర్లకోట పరిసర గ్రామాలే కాకుండా, ఉప్పాడ కొత్తపల్లి మండల పరిధిలోని గ్రామాలు కూడ కలిసి ఉండేవి. ఇవి సామర్లకోటకు దూరంగా ఉండటంతో పిఠాపురం నియోజకవర్గాన్ని దాటి వెళ్ళి ప్రచారం చేయవలసి వచ్చేది. 1955, 1962 సంవత్సారాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సామర్లకోట నియోజకవర్గం నుంచి కూడా అభ్యర్థులు పోటీ చేశారు. సామర్లకోట అసెంబ్లీ స్థానానికి 1955లో మొదటిసారిగా ఎన్నికలు జరగాయి. ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ, కృషీకర్ లోక్ పార్టీ మధ్య ప్రధాన పోటీ జరిగింది. ప్రస్తుతం ఉప్పాడ కొత్తపల్లి మండలంలో ఉన్న ఉప్పాడ గ్రామానికి చెందిన అఖిల భారత చేనేత కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పుచ్చల సత్యనారాయణ కమ్యూనిస్టు పార్టీ తరపున గెలుపొందారు. సత్యనారాయణకు 21,166 ఓట్లు రాగా, కృషికార్ లోక్ పార్టీకి చెందిన కెకె.రావుకు 17,029 ఓట్లు వచ్చాయి. తర్వాత 1962లో ఎన్నికలు జరగాయి.ఈ ఎన్నికలలో ప్రధాన పోటీ కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు మధ్య జరిగింది.

నాటి ప్రధాన ఇందిరాగాంధీ, పివి.నరసింహారావుతో సామర్లకోట ఎంఎలఎ మహ్మద్ ఇస్మాయిల్

సామర్లకోటకు చెందిన మాజీ పిసిసి అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్ కాంగ్రెసు తరపున పోటీ చేసి గెలిచారు. ఆ ఎన్నికల్లో ఇస్మాయిల్‌కు 26,352 ఓట్లు రాగా, కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీ చేసిన ఉండవల్లి నారాయణ మూర్తికి 22,921 ఓట్లు వచ్చాయి. నారాయణమూర్తి కూడా సామర్లకోటకు చెందిన ప్రముఖ కార్మిక నాయకుడుగా ఉండేవారు. తర్వాత 1967లో సామర్లకోట నియోజకవర్గంను రద్దు చేసి పెద్దాపురంలో కలిపారు. 1967లో కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీ చేసిన ఉండవల్లి నారాయణమూర్తి పెద్దాపురం నియోజక వర్గంలో గెలిచారు. సామర్లకోట శాసనసభ్యులుగా మహ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఆనాడు సామర్లకోట ప్రత్తిపాడు రోడ్‌లో వేయించిన సిమెంట్ రోడ్ నాణ్యత కోసం నేటికీ చెప్పుకుంటారు. ఇప్పటికీ ఆ రోడ్డు చాలా వరకు చెక్కుచెదరకుండా అలాగే ఉంది. అలాగే సామర్లకోటలో జూనియర్ కళాశాల ఏర్పాటు కూడా ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జరిగింది. పలు ప్రాంతాల్లో పబ్లిక్ కులాలు వేయించిన ఘనత కూడా ఇస్మాయిల్‌కే దక్కుతుంది.

పిఠాపురం బరిలో చర్మకారుడు

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్

ప్రజాశక్తి - పిఠాపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పట్టణంలోని స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బయట చెప్పులు కుట్టుకుని జీవనం సాగిస్తున్న చర్మకారుడు ఏడిది భాస్కరరావు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు పిఠాపురం నియోజవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. డిగ్రీలో పొలిటికల్ సైన్స్ చదివానని, రాజకీయంగా సేవ చేసేందుకు నామినేషన్ వేసినట్లు తెలిపారు. తాను స్థానికుడిని కాబట్టి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాన్నారు. ఎందరో చదువుకున్న తనలా నిరుద్యోగులుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్ని ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా ఎటువంటి సౌకర్యాలు కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను శ్రమను నమ్ముకుని పనిచేస్తున్నానని తెలిపారు . పేదవాడు కూడా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందన్నారు. తన వద్ద డబ్బు లేదుని ఖర్చు పెట్టలేనని తెలిపాడు. ఓటర్లకు సామాజిక న్యాయం చేస్తానన్నారు. ఏలేరు సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన సామాన్యుడినని అన్నారు. పంట కాలువలన్నీ పూడుకుపోయి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మత్స్యకారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపాడు. ఉప్పాడలో సముద్రం కోతకు గురైన అభాగ్యులకు అండగా ఉంటానని, చేనేత కార్మికుల సమస్యలపై పోరాడి వారికి వసతులు, సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. అన్ని రకాల వృత్తిదారులకు అండగా ఉంటాన్నారు.

పవన్‌కు మద్దతుగా సినీ నటుల ప్రచారం

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు మద్దతుగా పలువురు సినీ నటులు ప్రచారం సాగిస్తున్నారు. పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో గబ్బర్ సింగ్ టీం, కొత్తపల్లి మండలం మూలపేట ఎస్ఇజెడ్ కాలనిలో జబర్దస్త్ నటులు సద్దాం, నెల్లూరు నాగరాజు, గొల్లప్రోలులో 1,2,3 వార్డుల్లో డ్యాన్స్ మాస్టర్ జానీ, డికె అరుణ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలుస్తూ రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్, ఎంపీ అభ్యర్థి ఉదయ శ్రీనివాస్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికరంలోకి రాగానే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు. పవన్ మంచి వ్యక్తి అని, ఆయన వెంటే ఉంటామని వారన్నారు ప్రచారంలో ఎక్కడ చూసినా స్పందన బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జానీ మాస్టర్ ప్రచారం...

జబర్దస్త్ నటుల ప్రచారం

గబ్బర్‌సింగ్ టీమ్ ప్రచారం

వాసంశెట్టి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- రామచంద్రపురం

రామచంద్రపురం మండలం లోని నెలపర్తిపాడు గ్రామం లోను, బాపనయచెరువు, మట్లచెరువు, రావి చెరువు గ్రామాల్లో టిడిపి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన వాసంశెట్టి రామకృష్ణ, వల్లూరి సురేష్ ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలు వివరించి, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన వెంట జడ్‌పిటిసి మాజీ సభ్యులు మేడిశెట్టి రవికుమార్, ఆ పార్టీ నాయకులు టేకిమూడి సత్యనారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపలో చేరిన వారితో టిడిపి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్

టిడిపిలో పలువురి చేరిక

ఏలేశ్వరం : మండలంలోని ఎర్రవరం గ్రామానికి చెందిన వైసిపి సానుభూతిపరులు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో వారిని వరుపుల పార్టీ కండువా లేసి టిడిపిలో చేరిన వారిలో వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు పలువురు యువకులు ఉన్నారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ జగన్ ప్రజా వ్యతిరేక పాలన నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆ పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు టిడిపిలో చేరుతున్నారన్నారు.

గోకవరం : మండలంలో చిన్నూరు, రాంజీపురం, అచ్చుతాపురం గ్రామాల్లో వైసిపి నుంచి పలువురు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ వారికి టిడిపి కండువాలు వేసి ఆహ్వానించారు.

వైసిపి గూటికి యనమల కృష్ణుడు ?

ప్రజాశక్తి - కోటనందూరు

తుని నియోజక వర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి యనమల కృష్ణుడు వైసిపి గూటికి చేరనున్నట్టు సమాచారం. శనివారం ఆయన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకోనున్నట్టు విశ్వనీయ సమాచారం. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడుకు సోదరుడైన కృష్ణుడు మధ్య సార్వత్రిక ఎన్నికలు మొదటి నుంచి వివాదాలు నడుస్తున్నాయి. టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా యనమల దివ్య తుని నుంచి బరిలో నిలవడంతో వీరి మధ్య పొరపొచ్చాలు తారా స్థాయికి చేరాయి. కొన్ని రోజుల పాటు దివ్యతో పాటూ ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎస్.అన్నవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం అనంతరం నుంచి ఆయన ప్రచారానికి దూరంగా ఉన్నారు. అప్పటి నుంచి కృష్ణుడు అజ్ఞాతంలో ఉన్నారు. యనమల దివ్య నామినేషన్ సమయంలోనూ ఆయన కనిపించలేదు. ఈ క్రమంలో కృష్ణుడు అనుచరులు, ప్రధాన నాయకులు ఒక్కొక్కరు మంత్రి దాడిశెట్టి రాజా సమక్షంలో వైసిపి గూటికి చేరుకున్నారు. అదే క్రమంలో కృష్ణుడు కూడా వైసిపి తీర్థం పుచ్చుకోనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే తునిలో టిడిపిక భారీ నష్టం కలుగుతుందని పార్టీ శ్రేణులు అంటున్నారు. తుని నియోజకవర్గంలో మూడు పర్యాయాలు యనమల సోదరులు ఓటమి పాలయ్యారు.